విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

విశాలాంధ్ర - పలమనేరు: పోలీసుల అమరవీరుల త్యాగాలను నిర్వహించే పోలీసు అమరవీరుల వారో త్సవాలులో భాగంగా శనివారం ఏరియా ఆసుపత్రి వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశా రు. జిల్లా ఎస్పీ పలమ నేరు డి.ఎస్.పి సీఎం గంగయ్య ఆధ్వర్యంలో సీఐ చంద్ర శేఖర్ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను కొనియాడారు. ఈ రక్తదాన శిబిరంలో 150 మంది పాల్గొంటారని సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పలమ నేరులోనే కాకుండా జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ కేంద్రాలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. విధినిర్వహణలో అసువులు బాసిన అమర వీరుల పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమా జంలో పోలీసులపాత్ర కీలకమైందన్నారు.పోలీసుల విధులు త్యాగాల గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో సీఐలు చంద్రశేఖర్,అశోక్ కుమార్, నరసింహారెడ్డి, పలమనేరు ఎస్సైలు నాగరాజు సుబ్బారెడ్డి, గంగవరం ఎస్సై సుధాకర్ రెడ్డి,పెద్ద పంజాణి,బైరెడ్డిపల్లి ఎస్ఐ నరసింహులు, ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్లు పోలీస్ సిబ్బంది, ఆస్పత్రి సూపరింటెండెంట్ హరి గోపాల్, డాక్టర్లు మమత, విశ్వనాథరెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు మండిపేట కోటూర్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - పలమనేరు: పలమనేరు నియోజకవర్గ పరిధి లోని గంగవరం మండలం పత్తి కొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన జోనల్‌స్థాయిక్రీడా పోటీలల్లో పలమనేరు మండ లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండి పేట కోటూర్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎం పికైనారు. సీనియర్ కబాడీ పోటీలల్లో సృజన్ జూనియర్ కబాడీ హితేష్ జీవన్ లావణ్య యోగాలో అమృత బాల్ బాట్మింటన్ పూజిత కేషిత సినియర్ వాలిబాల్ చరణ్ హితేష్ జూనియర్ వాలి బాల్ పోటీలలో భాగ్యనాథన్ దొరబాబు హితేష్ టెన్నికాయిట్ సీనియర్ రాజు ధనుష్ టెన్ని కాయిట్ జూనియర్ చరణ్ హితేష్ ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి పి. లీలారాణి మండి పేట కోటూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర ప్రసాద్, తెలిపారు.

జన విజ్ఞాన వేదిక పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

విశాలాంధ్ర -చౌడేపల్లి : మేకల చిన్నేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీమతి నాగమల్లికా గారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రసం గిస్తూ మూఢనమ్మకాలు మానవ మనుగడకు అవరోధకాలని మూఢనమ్మకాలు నమ్మకూడదని శాస్త్ర విజ్ఞానం ఎంతో పురోగతి చెందిన ఈ రోజుల్లో కూడా అక్కడక్కడ మూఢనమ్మకాలు ఉండడం శోచనీయమని గ్రామీణ ప్రాంతాల్లో కొంతమందిలో ఇంకా మూఢనమ్మకాలు ఉన్నా యని వీటిని తొలగించుటకు విద్యార్థులు తమ వంతు బాధ్యతగా మూఢ నమ్మకాలు కలిగిన ప్రజ లకు ఇవి తప్పని తెలియజేసి వారిలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు . ఈ చెకుముకి పరీక్షలో ప్రథమ, ద్వితీ య, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించే పరీక్షకు ఎంపిక చేయబడుతుందని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు లింగమూర్తి, బీసాబత్తిని పురుషోత్తం ఉపాధ్యాయులు దామోదరం, గోవిందు, వీరభద్రయ్య, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడి మాను మూల వంక ప్రాజెక్ట్ పరిశీలన

విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలోని నరసింహపురంలోని మామిడి మూల వంక ప్రాజెక్టును శనివారం నాడు పర్యవేక్షణ అధికారి విజయ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకు సంబంధించి చుట్టుపక్కల ఎన్ని గ్రామాలు ఉన్నాయి ఎన్ని చెరువులు ఉన్నాయ్ ఎంత మంది రైతులు కు ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుంది అనే అంశాలను పరిశీలించినట్లు అదేవిధంగా ఈ ప్రాజెక్టుకు ఏ విధంగా నీరు చేరుతుంది అనే అంశాన్ని కూడా పరిశీలించినట్లు ఆయన తెలిపారు అదేవిధంగా ఎంపీపీ శ్యామల శివప్రకాష్ రాజు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ఎన్నో ఏళ్ల నాటి కలని అది ఈరోజుటికి నెరవేరిందని ప్రాజెక్టు వస్తే చుట్టుపక్కల రైతులు వ్యవసాయం చేసుకుంటారని ప్రాజెక్టు రావడానికి ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఎంతగానో కృషి చేశారని ఆయన చలవతోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. కార్య నిర్వహణ అధికారి వెంకట శివారెడ్డి మురళీకృష్ణ ఉప కార్యనిర్వాహ అధికారి చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డులు సవరణ

విశాలాంధ్ర- పాలసముద్రం : మండలంలో శనివారం నాడు వెంగల్ రాజు కుప్పం సచివాల యంలో ఆధార్ కార్డు సవరణలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా ఆధార్ కార్డులో ఎక్కువ సవరణలు ఉండడంతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడంలో ఇబ్బందులు తలెత్తుతుండడంతో దీన్ని గుర్తించిన అధికారులు ఈరోజు ప్రజలకు అందుబాటులో ఉండి ఆధార్ కార్డులో మార్పులు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ శివ ఇంజనీరింగ్ అసిస్టెంట్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అసర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

- డీఈవో పురుషోత్తం

విశాలాంధ్ర - కార్వేటినగరం : అసర్ 2022 (ఆన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్)లో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 3-16 సంవత్సరాలు వయసు గల పిల్లల నమోదు స్థితి 5-16 సంవత్సరాల వయసు గల పిల్లల పాఠన, గణిత స్థాయిలను అంచనా వెయడానికి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 30 గ్రామాలలో కార్వేటినగరం డైట్ కళాశాల విద్యార్థులచే సర్వేను నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి డైట్ ప్రిన్సిపాల్ శ్రీరామ్ పురుషోత్తం తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 30 గ్రామా లలో ప్రతి గ్రామంలో ఇద్దరు విద్యా ర్థులు చొప్పున మొత్తం 60 మంది విద్యార్థులు ఈ సర్వేలో పాల్గొంటారని, వారికి కేటాయించిన గ్రామాలలో ఆదివారం, సోమవారం రెండు రోజులపాటు సర్వే నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ సర్వేలో భాగంగా తొలి రోజు గ్రామంలోను, రెండో రోజు స్థానిక పాఠశాలలోని గ్రామస్తులు, విద్యార్థులతో సర్వే నిర్వహించి నవంబర్ 1వ తేదీన డైట్ లో తమ సర్వే రిపోర్ట్ ను అందజే యాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహి ంచబోయే విద్యార్థులకు ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజులకు పాటు స్థానిక కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు సర్వేకు సంబం ధించిన మెటీరియల్, రవాణా బత్యంకు డైట్ ప్రిన్సిపాల్ అందజేశారు. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్వేను పక్కడ్ బంధిం గా నిర్వ హించలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డైట్ వైస్ ప్రిన్సిపాల్ చెంగల్రాజు, ఎంఈఓ విజయ్ కుమార్, సురేష్,మాస్టర్ ట్రైనర్స్ రవి,వెంకటేష్,డైట్అధ్యాపకులు,మాడల్‌పాఠశాల హెచ్చం నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్.బి.కెసిబ్బందికి రబీ పంటలపై అవగాహన

విశాలాంధ్ర - బంగారుపాలెం : మండల పరిధిలోని ఆర్ బి కే సిబ్బందికి రబీ పంటలపై అవగాహన సదస్సును శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించారు. ఏరువాక కేంద్రం చిత్తూరు వారి ఆధ్వర్యంలో సిబ్బందికి పలు పద్ధతులను గురించి అవగాహన కల్పించారు. చిత్తూరు కోఆర్డినేటర్ ఏవి నాగవాణి మాట్లాడుతూ వరిలో నూ తన రకాలు జీవన ఎరువులు వాడటం వలన రసాయన ఎరువులను తగ్గించుకోవచ్చని ఖర్చు తగ్గించుకోవడమే గాక నేల సారాన్ని పెంపొందిం చుకోవ చ్చని వివరించారు. జీవన ఎరువులు తిరుపతి వ్యవసాయ పరిశోధన సంస్థ ఎందు లభ్యమవు తాయని రైతులు వినియోగించుకోవాలని కోరారు. సస్యరక్షణ శాస్త్రవేత్త ప్రసన్న లక్ష్మీ మాట్లా డుతూ మామిడిలో నెలరోజుల పాటు బెట్టకు గురి చేయడం ద్వారా పూత మొదలవుతుంది అని తెలిపారు. విచక్షణారహితంగా పురుగు మందులు వాడకుండా మొగ్గ దశ నుండి కాయ దశ వరకు వాడవలసిన మందులను గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిట్టిబాబు, విస్తరణ అధికారి సాగర్ ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

నవంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

- భూ సమస్యలకు ప్రాధాన్యత : డిఆర్‌ఓ యన్.రాజశేఖర్

విశాలాంధ్ర - చిత్తూరు: నవంబర్ 12న జిల్లాలో నిర్వహించే జాతీయ లోక్ అదాలలో భూ సమస్యలకు సంబంధించి ఎక్కువ కేసులు పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి యన్. రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం డిఆర్ఓ ఛాంబర్ నందు ప్రభుత్వ సహాయ ప్లేడర్స్‌తో కలసి జాతీయ లోక్ అదాలత్ లో భూ సమస్యలకు సంబంధించి ఎక్కువ కేసులు పరిష్కరించుటకు తీసుకోవల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని భూ సమస్యలకు సంబంధించి వివిధ కోర్టులో 365 కేసులు నమోదు అయ్యని వాటిని పరిష్కరించుట కోసం ఏజీపీలతో చర్చించడం జరిగిందని, భూ సమస్యలకు సంబంధించి వివిధ కోర్టులలో కేసులు ఫైల్ చేసిన పార్టీదారులతో తహశీల్దార్, ఏజీపిలు చర్చించి,లోక్ అదాలత్‌లోపరిస్కారంఅయ్యే కేసులను పరిస్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం,పార్టీ దారులు ఎవరు కూడా నష్టపోకుండా వారికి సమ న్యాయం జరిగేలా జాతీయలోక్‌ఆదాలలో కేసులు పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. భూసమస్యలు, ఇంటి పట్టాలకు సంబంధించి, జాతీయ రహదారులకు భూములు కోల్పోయిన రైతులు, భూ సమ స్యలను లోక్ ఆదాలత్‌లో పరిష్క రించుకో వడం వల్ల కేసులు ఫైల్ చేసిన పార్టీలకు సమయం ఆదాతో పాటు డబ్బు కూడా మిగులు తుందనితెలిపారు. చట్టం పరిది,లో సహాయం చేయగలముని తెలి పారు. ఈకార్యక్రమంలో చిత్తూరు కోర్టు నుం డిజిపి రామనారాయణ రెడ్డి, కుప్పం కోర్టు నుండి ఏ జీపి మాధవిలత,పుంగనూరు కోర్టు నుండి భాస్కర్ రెడ్డి,జిల్లాజాయింట్‌కలెక్టర్ కోర్టునుండి సురేష్, కలెక్టరేట్ నుండి వెంకటేశ్వరరావు, వాసులు పాల్గొన్నారు.

ఓటిటి మీడియాను వినియోగించే విధానాన్ని మార్చింది

- వీసీ ఆచార్యకే రాజారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: ప్రపంచంలో సాంప్రదాయ టెలివిజన్ రేడియో సినిమా మీడియా పత్రిక వివిధ రూపాలకు కంచుకోటగా అన్ని రకాల మీడియాను ఓటీటీ ద్వారా ద్వారా వినియోగాన్ని పెంచిందని ఉపకులపతి ఆచార్య కే.రాజారెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఓవర్ ది టాప్ ఎంటర్టైన్మెంట్ అనేక బిలియన్ డాలర్ల పరిశ్రమగా అభివృద్ధి చెందుతుందని సాంప్రదాయ టెలివిజన్ కు రేడియో సినిమా మీడియా మరియు వివిధ రూపాలకు కంచుకోటగా మారిందన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని భౌతిక శాస్త్రం మరియు బ్రాడ్ కాస్ట్ ఇంజనీరింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సంయుక్తంగా " బ్రాడ్ కాస్టింగ్ ఇన్ ఓటిటి పారాడిజం" అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సును శనివారం సెనేట్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య కే. రాజారెడ్డి మాట్లాడుతూ కోవిడ్ 19 ప్రేక్షకు లు మీడియాను వినియోగించే విధానం తీరు పద్ధతి పూర్తిగా మారిపోయిందని వెల్లడించారు. ఓటీపీ ద్వారా అన్ని రకాల మీడియా ప్లాట్ఫారం ఒకే చోటికి చేరిందని దీని ద్వారా వినియోగదారులకు ఎంతో ఎన్నో మంచి అవకాశాలు సదివినయోపరుచుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. న్యూఢిల్లీకి చెందిన ప్రసార భారతి ఏడి జి. సునీల్ మాట్లాడుతూ ప్రసార భారతి డైరెక్టర్ మొబైల్ ఆర్కిటెక్చర్ వైపు పయనిస్తుందని మరియు మొబైల్ పరికరాలకు లీనియర్ మరియు నాన్ లీనియర్ ఓ టి టి కంటెంట్ ను నెట్టివేస్తూ సమీప కాల సాంకేతిక రోడ్ మ్యాప్ ను అభివృద్ధి చేయడంతో కన్వర్జెడ్ బ్రాడ్కాస్టింగ్ మరియు బ్రాడ్బ్యాండ్ కోసం ఒక సెంటర్ ను ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. భారతదేశ వంటి అతి పెద్ద మార్కెట్లో మీడియా వినియోగం ఎక్కువగా వీడియో ఆధారితంగా మారుతున్నందువలన డైరెక్ట్ 2 మొబైల్ బ్రాడ్కాస్టింగ్ ఇంటర్నెట్ స్ట్రీమింగ్ మరియు సాంప్రదాయ ప్రసారాల మధ్య వ్యత్యాసాన్ని అస్పష్టం చేయడం ద్వారా ఆన్లైన్ స్ట్రీమింగ్ కు అపరిమితమైన స్కేలింగ్ వినియోగాన్ని అందిస్తుందని వివరించారు. ఇంటిగ్రేటెడ్ బ్రాడ్ కాస్టింగ్ బ్రాడ్బ్యాండ్ కన్వర్జేషన్ తో కూడిన నెక్స్ట్ నెక్స్ట్ జెన్ టీవీ ప్రసారకర్తలకు విస్తారమైన వ్యాపార అవకాశాలను అందిస్తుందన్నారు. ఎస్ వి యు పరిశోధన అభివృద్ధి డీన్ ఆచార్య ఎస్. విజయభాస్కరరావు మాట్లాడుతూ సింగపూర్లో డివిడి రాస్స్ మిషన్తో తనకు ఉన్నటువంటి వివరించారు. సింగపూర్ బస్సు సర్వీస్ లలో మొబైల్ డివిడి చిప్ ను ప్రారంభించింది అన్నారు. ప్రసారం యొక్క సెంట్రల్ ఫ్రీక్వెన్సీ 602 ఎంహెచ్ జెడ్ మరియు 8ఎంహెచ్ జెడ్ బ్యాండ్ విడ్త్ ను కలిగి ఉందన్నారు డి టీవీ సిగ్నల్స్ యొక్క స్థాన వైవిధ్యాన్ని అధ్యయనం చేయడానికి 48 రంగాలలో ప్రయోగాత్మక ప్రచారం చేపట్టబడిందని ఫలితాలు ఐటియుఆర్ విలువలతో పోల్చబడ్డాయని వెల్లడించారు. సింగపూర్ లో చేసిన కొలతలు వేరువేరు ప్రదేశాలలో ఎత్తు, పెరుగుదల భిన్నంగా ఉంటుందని మరియు స్థానిక అయోమయస్థితి భూమి ప్రతిబింబం మరియు ప్రసారం చేసే యాంటెన్నా యొక్క రేడియేషన్ నమూనా పై ఆధారపడి ఉంటుందని అది దానిని నిర్ధారిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్ వి ఎస్ సత్యనారాయణ దూరదర్శన్ కేంద్రం అసిస్టెంట్ ఇంజనీర్ కాళీ ప్రసాద్, ఏ డబ్ల్యు ఎస్ బాలసుబ్రమణ్యం గణపతి డాక్టర్ డి రంగనాథం, వి రామారావు టి రామకృష్ణ, నూలి నమశ్శివాయ, కె జ్ఞానేశ్వరరావు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు, ఇతర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై పోరాడి 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలి

విశాలాంధ్ర - పలమనేరు : నేడు విజయవాడలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి అమర నాథరెడ్డితో జరిగిన ముఖాముఖి సమావేశంలో పలమనేరు నియోజకవర్గ అంశాలపై సమీక్ష నిర్వహించారు. తాజా సర్వేల ఆధారంగా నియోజకవర్గంలో నెలకొన్న పార్టీ పరిస్థితిపై ప్రధానంగా చంద్రబాబు సమీక్షించారు.ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించి గ్రౌండ్ లెవెల్ లో వచ్చిన రిపోర్ట్స్ ను వివరించడం జరిగింది. మరింత దూకుడుగా వైసీపీ ప్రభుత్వంపై పోరాడి 2024 ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలవాలని అన్నారు. అత్యధిక మెజారిటీతో పలమనేరులో గెలవడమే గాక ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోనూ పార్టీ గెలుపుకు కృషి చేయా లని అమరనాథరెడ్డికు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. అందరినీ కలుపుకొని సమిష్టిగా పనిచేస్తూ నియోజ కవర్గంలో తిరుగులేని విజయం సాధించాలని ఆయన సూచించారు. నియోజక వర్గంలో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడడమే గాక నియోజకవర్గమంతా ఎప్పటకప్పుడు పర్యటిస్తూ ప్రజలకు చేరువ కావడంతో పాటు పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతునట్లు అమరనాథ రెడ్డి అధినేత కు సూచించారు.ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మరియు అసహనం నెలకొందని,ప్రజల్ని ప్రతి అంశంలో చైతన్యపరచడం తో పాటు వారికి అండగా నిలుస్తున్నా మన్నారు.గెలుపు గ్యారెంటీ అని.. అలసత్వం వహించక సమిష్టిగా పనిచేస్తూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తిరుగులేని విజయం సాధించేలా సన్నద్ధం కావాలని అధినేత పేర్కొన్నారు.పలమనేరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిచి చరిత్ర తిరగరాయాలని తెదేపా అధినేత చంద్రబాబు దిశా, నిర్దేశం చేశారు.

యోగ త్రో బాల్ వాలీబాల్ పోటీలలో జిల్లా స్థాయికి ఎంపిక

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని వేపంజేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు యోగ త్రో బాల్ వాలీబాల్ పోటీలలో నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ వ్యాయామ టీచర్ జయచంద్ర తెలిపారు 28న జరిగిన నియోజకవర్గ పోటీలు కార్వేటి నగరంలో జరిపారు ఈ పోటీలలో నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయికి అండర్ 1 4 యోగా పోటీలలో పూర్ణచంద్ర హర్ష రెడ్డి దీపక్ కుమారి పూజిత ఎంపిక య్యారు అండర్ 1 7 కు యోగాలో వంశీ అంజలి జి ఆర్ అంజలి ఎంపికయ్యారు అదేవిధంగా త్రో బాల్ అండర్ 1 4 లో హరీష్ రెడ్డి శశిధర్ సాయి చరణ్ గౌతమి తేజశ్రీ జీవన శ్రీ ఎంపికయ్యారు అండర్ 17 లో స్నేహ ప్రీతి అస్మిత ఎంపికయ్యారు వాలీబాల్ అండర్ 1 4 లో సాయి చరణ్ ఎన్నికైనట్లు తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాయామ టీచర్ జైచంద్రకు పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామస్తులకు అభినందనలు తెలిపారు.

ఆటల పోటీల్లో కరసనపల్లె విద్యార్థులు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : అండర్ 14,16, సీనియర్ జూనియర్స్ నియోజకవర్గ స్థాయి వివిధ ఆటలు పోటీలలో కరసనపల్లి పాఠశాల విద్యార్థులు 16 మంది జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రాణి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శనివారం పలమనేరు సత్య ప్రకాష్ స్టేడియంలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలో 8వ తరగతి విద్యార్థి రామకిషన్ రెడ్డి,10వ తరగతి విద్యార్థిని లిఖిత అదే విధంగా యోగాలో పది మంది, కోకో వాలీబాల్ ఒకరు బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఇద్దరూ పాఠశాల మొత్తానికి 16 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. కరసనపల్లి పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల స్థానిక సర్పంచ్ శిరీష నాగ శంకర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రాణి పిటి మాస్టర్ రెడ్డి రాధిక విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లలను అభినందించారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్యాలయం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ క్రీడాకా రుల ఎంపికకు 423 మంది హాజరైనట్లు జిల్లా పాఠశాల క్రీడల సెక్రటరీ సురేష్ బాబు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన ఎంపికలో కో-కో లో 12 మందిని సెలక్షన్ చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా టెన్నికాయిట్ లో బాలురు, బాలికలు 8 మంది ని, బాడ్మింటన్ లో బాలురు,బాలికలు 16 మందిని, షాటిల్ బాలురు, బాలికలు 6 మం దిని సెలెక్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపికైన వారందరూ జిల్లాస్థాయిలో క్రీడల్లో పాల్గొం టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడీలు గంగాధరం,విజయ్,రమేష్,మోహన్, వేణుగోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు డ్రిప్ పరికరాల పంపిణీ

విశాలాంధ్ర - రామకుప్పం: మండల పరిధిలోని బంధాల పల్లి పంచాయతీ గిడ్డపల్లి గ్రామంలో రాయితీ ద్వారా డ్రిప్ పరికరాలను హార్టికల్చర్ అధికారిణి ప్రియ మరియు రైతు భరోసా కేంద్రం అధికారిణి జయంతి లు శనివారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రిప్ పరికరాలు అవసరమైన రైతులు తమ పరిధి లో ఉన్న రైతు భరోసా కేంద్రంలో తమ పొలం యొక్క పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు , సర్వీస్ బోర్ , రేషన్ కార్డు మరియు ఒక పాస్ పోర్ట్ ఫోటో ,ఫోన్ నెంబర్ తో రైతు భరోసా కేంద్రంలో తమ పేరును చేసుకోవాల న్నారు. నమోదు చేసుకున్న పది రోజులకే డ్రిప్ పరికరాలు అందించడం జరుగుతుందని . డ్రిప్ పరికరాలు అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దొంగలు అరెస్ట్

- రూ. 27 లక్షల విలువైన నగలు స్వాధీనం

విశాలాంధ్ర - చిత్తూరు: నలుగురు అంతరాష్ట్ర గొలుసు దొంగలను చిత్తూరు పోలీసులు అరెస్టు చేసి సుమారు 27 లక్షలు విలువ గల 500 గ్రాముల బంగారు నగలు, నాలుగు కత్తులు, ఒక సెల్ ఫోను మరియు రెండు మోటార్ సైకిళ్ళు స్వాదినం చేసుకున్నారు. చిత్తూరు జిల్లా వ్యాప్తముగా ఇటీవల కాలములో జరుగుతున్న వరుస గొలుసు దొంగతనాలను అరికట్టుట కు చిత్తూరు జిల్లా ఎస్.పి రిషాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు డిఎస్పీయన్. సుధాకర్ రెడ్డి నేతృత్వంలో చిత్తూరురూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.మద్దయ్యాచారి, చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ రామ్ క్రిష్ణ, చిత్తూరు సబ్ డివిజనల్ ఐడిపార్టి సిబ్బంది ఏఎస్ఐ దేవరాజులురెడ్డి, సిబ్బం దితో కలసి శనివారం చిత్తూరు-వేలూరు మెయిన్ రోడ్డు నందు గల గోపాలపురం బస్టాప్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అదేసమయములో చిత్తూరు వైపు నుండి వేలూరు వైపుకు వెళ్తున్న రెండు మోటార్ సైకిళ్ళలో వస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి పూ ర్వాపరాలు అడుగగా వారు నలుగురు కలిసి చిత్తూరు తాలూకా, చిత్తూరు ఒన్ టౌన్, తవణం పల్లి, గుడిపాల, నింద్ర, ఎస్ ఆర్ పురం, జీడినెల్లూరు, వేలూరు అరియూర్, వేలూర్ తిరువళం పోలీస్ స్టేషన్ పరిధిలలో 16 చోట్ల గొలుసు దొంగతనాలకు పాల్పడినట్టు ఒప్పుకున్నారనీ ఎస్పీ తెలిపారు, ముద్దాయిల వద్ద నుండి రూ. 20 లక్షలు విలువచేసే సుమారు 323 గ్రాముల బంగారు నగలను స్వాదినము చేసుకోని, నేరమునకు ఉపయోగించిన నాలుగు కత్తులను, ఒక మొబైల్ ఫోను మరియు రెండు మోటార్ సైకిళ్ళను స్వాదినము చేసుకున్నమన్నరు అరెస్టు కాబడిన ముద్దాయిలపై తమిళనాడులో మర్డర్ కేసులు, అనేక దారిదోపిడీ మరియు దొంగ తనము కేసులు నమోదుకాబడి జైలుకు వెళ్లినట్టు తెలిసిందని, ముద్దాయిలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కేసులో వడివేలు, మునిసామి, నవీన్, అప్పు, శెట్టు అయ్యప్పన్‌లను అరెస్టు చేశామని తెలిపారు.

ఎంపీడీవో ఆఫీసులో రికార్డులను పరిశీలించిన జడ్పీ సీఈఓ



విశాలాంధ్ర - పుంగనూరు : పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి శనివారం రోజున రికార్డు లను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధిపై రికార్డులను పరిశీలించడం జరిగింద న్నారు రాష్ట్ర మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలకు మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. మండలంలో ఏ అభివృద్ధి చేయాలన్న నిధులు కొరత లేదని ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు గుర్తించాలని తెలియజేశారు గ్రామ గ్రామాన అనేక అభివృద్ధి పనులు చేయడం కోసం సచివాలయ వ్యవస్థ ద్వారా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని గ్రామ గ్రామాన మొక్కల నాటి పర్యావరణనీ కాపాడే విధంగా సర్పంచులకు ఎంపిటిసిలకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని వారంతా మొక్కలు నాటి సంరక్షించే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు అనంతరం నూతనంగా నిర్మించబడుతున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భాస్కర్ రెడ్డి ఎంపీడీవో రామనాథన్ రెడ్డి నాయకులు రాజశేఖర్ రెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

'మంచిగా చెబుతున్నా... మా కుటుంబం జోలికి రావద్దు'

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "మంచిగా చెబుతున్నా. మా కుటుంబం జోలికి రావద్దు. ఓపిక నశించింది. ఇకలేదు. మీకూ కుటుంబాలు ఉన్నాయి. భార్య, పిల్లలు ఉన్నారు. మీ స్వార్థ ప్రయోజనాల కోసం మాపై బురద చల్లడం మంచిది కాదు. మీకంతా జగన్ బుద్దులే వచ్చాయి. జగన్ లాగా బాబాయి చంపించే క్రూర మనస్తత్వం మాది కాదు. మా చిన్నాన్న బొజ్జల హరినాథరెడ్డి ఎలా చనిపోయారో అందరికీ తెలుసు. మా కుటుంబంలో ఒకేసారి ఇద్దరు గొప్ప వ్యక్తులను కోల్పోయి... తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్న మాపై నీలాపనిందలు వేయడం మంచిది కాదు. మీరు ప్రత్యక్షంగా మాట్లాడలేక కార్యకర్తల దగ్గర నీచపు ఆరోపణలు చేయిస్తున్నావు. భవిష్యత్తులో మీకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు" అని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డిని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తన చిన్నాన్న బొజ్జల హరినాథరెడ్డి గుండెపోటుతో చనిపోతే... వైసీపీ నేతలకు వాస్తవం తెలిసినా తనపై ఆరోపణలు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఒత్తిడితోనే వైసీపీ నేతలు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిని గురించి మాట్లాడటం సమయం వృథా అన్నారు. మా కుటుంబం ఎలాంటిదో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసన్నారు. మా కుటుంబంపై అసత్య ఆరోపణలు చేయిస్తున్న బియ్యపు మధుసూ దనరెడ్డి చీకటి వ్యవహారాలు మొత్తం తనకు తెలుసన్నారు. బెంగళూరులో ఎలాంటి సెటిల్మెంట్లు చేస్తు న్నారో... ఆయన వ్యవహారశైలి బయట పెడితే సమాజంలో తల ఎత్తుకు తిరగలేరన్నారు. ఆయన చీకటి వ్యవహారాలు తెలిస్తే... కుటుంబ సభ్యులే ఆయన్ను ఇంటి నుంచి బయటకు పంపుతారన్నారు. ఎంతో ప్రశాంతంగా ఉండే శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదనరెడ్డి ఎమ్మెల్యే అయ్యాక శాంతిభద్రతలు పూర్తిగా నశించాయని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు మునుపు అప్పు చెల్లించలేదని ఆత్మహత్యకు పాల్పడిన తెలుగుదేశంపార్టీసీనియర్‌నేతసంపత్‌కుమార్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మరణం టీడీపీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతినాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, ఆ పార్టీ నేతలు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, రావిళ్ల మునిరాజా నాయుడు, గాలి మురళీ నాయుడు, మిన్నల రవి,షాకీరాలీ,జిలానీ బాషా, సుబ్బయ్య, గోపీనాథ్, చుక్కల రమేష్, కయ్యూరి దిలీప్,సన్నీ,సుమతి,అస్మత్,బషీర్,బుజ్జి,పోలూరు శ్రీనివాసులురెడ్డి, ఢిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ సర్వేతో సమగ్రంగా భూమి వివరాలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డ్రోన్ సర్వే తో భూ వివరాలు సమగ్రంగా ఉంటాయని వైస్ ఎంపీపీ ఈశ్వరి గోవర్ధన్ అన్నారు. పులిచెర్ల మండలం బందారు వారి పల్లి రెవెన్యూ గ్రామంలో శనివారం డ్రోన్ సర్వే ను వైస్ ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రోన్ సర్వే కి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాణి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ లు రవీంద్ర నాథ్ రెడ్డి, కేశవరెడ్డి, వీఆర్వో సిద్దయ్య, సర్వేయర్ లోకనాథం, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన పంటలకు మంచి ధర



విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: ప్రకృతి వ్యవసాయంతో ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన పంటలకు మంచి ధర కల్పి స్తున్నట్లు రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ ఎస్ ఆర్ పి రామచంద్రయ్య అన్నారు. పులిచెర్ల మండలం దీన్నే బెస్త పల్లె, పొట్టి సిద్ధారెడ్డి గారి పల్లె గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ పద్ధ తులతో సాగు చేసిన అంతర పంటల సాగు, చామంతి పూల సాగును, కూరగాయల సాగు విధానాన్ని శనివారం ఎస్ఆర్ పి పరిశీలించారు. ఎం టి బి రమేష్ పండించిన అంతర పంట క్యారెట్ పంటను ఎస్ ఆర్ పి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం డీపీఎంలో మునిరత్నం ,వాసు, చెంగారెడ్డి, ఎంటిలు రమేష్, వేణి, ఫైజునిషా, ఐ సి ఆర్ పి లు రామచంద్ర, ముని చంద్ర, సుజాత, రెడ్డి మాధవి, హేమావతి, రైతులు పాల్గొన్నారు.

స్వరూపరాణికి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన విభాగం పరిశోధక విద్యార్థిని బి. స్వరూపరాణికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వర్సిటీ పరీక్షల విభా గం డీన్ ఆచార్య కొలకలూరి మధు జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె అదే విభా గానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు ఆచార్య జి. సంధ్యారాణి పర్యవేక్షణలో "ఏ స్టడీ ఆన్ ది స్టేటస్ అండ్ ప్రాబ్లమ్స్ అఫ్ ది స్టూడెంట్స్ ఇన్ ఏపీ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ అఫ్ నెల్లూరు డిస్ట్రిక్ట్ " అనే అంశంపై పరిశోధక గ్రంధాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ ను ప్రకటించినట్లు ఆమె వెల్లడించారు. స్వరూపరాణికి డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

శ్రీకాళహస్తి క్షేత్ర ప్రతిష్ట పెంచేలా సంస్కరణలు

-ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి క్షేత్ర ప్రతిష్ట మరింత పెంచేలా సంస్కరణలు చేపడతామని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చెప్పారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడారు. తాము బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏడుగం గల జాతరతో పాటు... పట్టణంలో జరిగే గంగమ్మ జాతర్లకు, పురాతన విగ్రహాలు నెలకొల్పిన శ్రీరామమం దిరాలకు పట్టు వస్త్రాలు ఇచ్చే సాంప్రదాయాన్ని తీసుకొచ్చామన్నారు. రానున్న రోజుల్లో తిరుపతి జిల్లాలో ఉన్న అన్ని ప్రముఖ ఆలయాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పురాతన శివాలయాలు పునరుద్ధరణకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అంగీక రిం చారని... రూ.2కోట్ల రూపాయలు వెచ్చించి పురాతన శివాలయాలను బాగు చేయడం ద్వారా నియోజకవర్గంలో ఆధ్యాత్మిక చింతన పెంపొం దించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణ ముఖద్వారాలు, మాడవీధులు ఆధ్యాత్మిక శోభతో అలరించే విధంగా డిజిటల్ బోర్డులు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఆలయానికి పెద్ద ఎత్తున విరాళాలు వచ్చే విధంగా ప్రస్తుత ధర్మకర్తల మండలి కృషి చేస్తున్న ట్లు వివరించారు. ప్రముఖులు తో పాటు సామాన్యులు సైతం అన్నదా నానికి విరాళాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఆస్తుల పరిరక్ష ణకు రిటైర్డ్ తహసీల్దారును నియమించే విధంగా తాము సిఫార్సు చేస్తున్నామన్నారు. ఆలయ పరిపాలన లో ఉద్యోగులు, సిబ్బంది విధుల నిర్వహణ అప్పుడప్పుడు తలెత్తుతున్న లోపాలు సరిదిద్దుతూ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లే విధంగా ధర్మకర్తల మండలి చైర్మన్ గా అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేలా తగు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృధే తమ ధ్యేయమన్నారు. ఆలయ ప్రతిష్టను కాపాడటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

స్కిట్ కాలేజ్ పురోగతికై ఛైర్మన్‌కు ఏబీవీపీ వినతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధంగా ఉన్నటువంటి శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజ్ ను పున: ప్రారంభించే దిశగా కృషి చేయాలని ఏబీవీపీ శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూర్ తారక్ శ్రీనివాసులుకి, టెంపుల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఆవిష్కార్ నేషనల్ టీమ్ మెంబర్ సూళ్లురూ యచంద్ర మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తు బాట వేసినటువంటి శ్రీకాళహస్తీశ్వర ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నేడు మూసి వేయబడడం చాలా బాధాకరం, అధికారులకు సిగ్గుచేటని పేర్కొన్నారు. గతంలో స్కిట్లో చేరే విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉండేదని నేడు కనీసం ఎంసెట్ కౌన్సిలింగ్ లో స్కిట్ కాలేజీ పేరు కూడా లేకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 ఎలక్షన్స్ ముందు ప్రస్తుత ఎమ్మెల్యే స్కిట్ కాలేజ్ ను కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తామని కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చాక గతంలో చెప్పిన మాటలు గుర్తు చేసుకోకపోవడం సిగ్గుచేటని నిలదీశారు. అంతేకాకుండా ప్రస్తుత అధికార పార్టీకి సంబంధించిన నాయకులు స్థలాన్ని, బిల్డింగ్స్ ని ఏదో ఒక విధంగా తమవసం చేసుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, వారి వశం కాకుండా సంబంధిత అధికారులు దీనిపై వెంటనే చర్యలు తీసుకొని స్కిట్ కాలేజ్ ను పున: ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని, లేనిచో అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నీ, నగర కార్యదర్శి మహేంద్ర, సంయుక్త కార్యదర్శి శివ, కార్యకర్తలు ఉపేంద్ర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి బంధువులకు అప్పగింత

- పుత్తూరు రూరల్ సీఐ సురేష్ కుమార్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణవనం మండల కేంద్రంలోని మతిస్థిమితం లేని బాబు నాన్ సింగ్(40) అనే వ్యక్తిని నారాయణవనం రూరల్ సీఐ సురేష్ కుమార్, పిచ్చాటూరు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ల సమక్షంలో పోలీసులు శనివారం బంధువులకు అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ బీహార్ కు చెందిన బాబు నాన్ సింగ్ బతుకు తెరువు నిమిత్తం తమిళనాడులోని చెన్నై పరిసర ప్రాంతాల్లో పనిచేస్తుండేవాడు. ఈ క్రమంలో అతని మతిస్థిమితం కోల్పోయి తమిళనాడు, ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన పిచ్చాటూరు మండలం, బంగాళా పంచాయతీలో అనుమానస్పదంగా సంచరించాడు. ఈ విషయాన్ని శుక్రవారం బంగాళా గ్రామస్తులు పోలీసులకు సమాచారం చేరవేశారు. స్పందించిన పోలీసు సిబ్బంది మతిస్థిమితం లేని వ్యక్తిని పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ కు తరలించి అతని బంధువుల ఆచూకీ కోసం అన్వేషించారు. బాబు నాన్ సింగ్ సోదరుడు సునీల్ సింగ్ తెలంగాణలోని రామగుండంలో ఉన్నట్లు గుర్తించి సమాచారాన్ని అందించారు. శనివారం ఉదయం పిచ్చాటూరు చేరుకున్న సునీల్ సింగ్‌కు ప్రతిస్థిమితం లేని సోదరుడు బాబు నాన్ సింగ్ ను అప్పగించారు. ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పోలీసు సిబ్బంది విజయసింహ, సుధాకర్ ఎంజీఆర్ లను సీఐ సురేష్ కుమార్ అభినందించారు .అనుమా నితులు సంచరిస్తే సమాచారము ఇవ్వండి గ్రామాల్లో ఎవరైనా అనుమా నంగా సంచరిస్తే స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ సురేష్ కుమార్ కోరారు. అలా కాకుండా అనుమానితులపై దాడి చేసి వారి ప్రాణాలకు హాని కలిగించే పని చేయవద్దని ఆయన సూచించారు.

సంపత్‌కుమార్ ఆత్మహత్యకు కారకులు అరెస్ట్



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆత్మహత్య చేసుకున్న సంపత్ కుమార్ ఆత్మహత్యకు గల కారకులను పోలీసులు శనివారం అరెస్టుచేశారు. ఈ నెల27వ తేదీన శ్రీకాళహస్తి 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో తెట్టు నందు పసల రమణయ్య ఇంటి నందు నాగుల గుం ట, గాంధీ వీధిలో నివాసం వుండు సంపత్ కుమార్ (54) పురుగుల మం దు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సంపత్ కుమార్ పసల రమణయ్యకు పదిహేనేళ్ళ కిందట 6లక్షలు అప్పు ఇచ్చాడు. సదరు అప్పును వసూలు చేసుకొనుటకు రమణయ్య చుట్టూ తిరగడం ప్రారంభి ంచాడు. కానీ రమణయ్య అప్పుయివ్వకపోగా, అతని కుటుంబసభ్యులతో కలసి సంపత్ కుమార్‌ను మానసికంగా వేదించి అతనిపై దాడికి పాల్పడ డంతో వారి వేదింపులు తట్టుకోలేక సంపత్ కుమార్ రమణయ్య ఇంటిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై శ్రీకాళ హస్తి రెండవ పట్టణ సీఐ భాస్కరనాయక్ క్రైమ్ నెం. 146/ 2022 యు/ ఎస్. 306, 342, 323 ఆర్/డబ్ల్యు 34 ఐపిసి కేసుగా నమోదు చేసి, కేసులో సంబందపడిన ముద్దాయిలు పసల రమణయ్య, అతని కుటుంబస భ్యులు అయిన అతని బార్య మహేశ్వరి, అల్లుడు సురేష్ బాబు, బామర్ది రాజేంద్ర ప్రసాద్, రమణయ్య ట్రాక్టర్ డ్రైవర్ అయిన సుధీర్లను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. మిగిలిని యిద్దర్నీ కూడా త్వరలో అరెస్టు చేసికోర్టులోహాజరుపరుస్తామనిపట్టణసీఐ భాస్కరనాయక్ తెలిపారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం 7వ జాతీయ మహాసభలును జయప్రదంచేయండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి : ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ 7వ జాతీయ మహాసభలు నవంబర్ 26 నుండి 28 తేదీల్లో రాజమండ్రిలో జరిగే మహాసభలను జయ ప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాద్ రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం బైరాగి పట్టెడలోని సిపిఐ కార్యాలయంలో ఏడవ జాతీయ మహాసభల కరపత్రాలను ఆయన ముఖ్యఅ తిథిగా పాల్గొని విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం 1996లో కేంద్ర ప్రభు త్వం పార్లమెంట్లో చట్టం చేసి భవన నిర్మాణకార్మికుల సంక్షేమానికి ప్రతి నిర్మాణ సముదాయాల నుండి వన్ పర్సెంట్ సెస్ వసూలు చేసి దాని ద్వారా వచ్చిన సొమ్ముతో నిధిని ఏర్పాటుచేసి కార్మికులకు సక్రమంగా అమలు చేయాలని ఆ చట్టం చెబుతున్న కేంద్ర ప్రభు త్వం ఇతర అవసరాలకు 29 వేల కోట్లు వాడుకున్నట్లు కాగ్ నివేదిక వెల్లడించింది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా 1200 కోట్ల రూపాయలను ఇతర అవసరాలకు వాడుకొని కార్మికులకు తీరని ఇబ్బందులు పెడతా ఉన్నది. అధికారంలోకి వచ్చి న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల మీద కక్ష కట్టి ఇసుక నూతన పాలసీ తీసుకొని వచ్చి ఇసుక కొరతను సృష్టించి పనులు లేకుండా చేసి కార్మికులందరినీ రోడ్లపాలు చేయడం అత్యంత దారుణం అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవడానికి నవంబర్ 26 నుండి 28 వరకు జరిగే జాతీయ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విధానాలపై సుదీర్ఘంగా చర్చించి దిశాదశ రూపకల్పనచేసి ముందుకు పోవడానికి ఈ మహాసభలు ఉపయోగవ డతాయన్నారు. అందుకోసం జరుగుతున్న మహాసభలను ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తమ భాధ్యత గా భావించి విధిగా పాల్గొని జాతీయ ఏడవ మహాసభలను జయప్రదం చేయాలనికోరారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి .మురళి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే.రాధాకృష్ణ, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, జె. విశ్వనాథ్ , ఎఐటీయుసి నగరకార్యదర్శి ఎన్.డీ.రవి ,భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు హరి,రవి,చంద్ర పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

రాయలసీమ కోస్తా ఆంధ్రా ఆరోగ్య ప్రదాయిని స్విమ్స్

స్విమ్స్ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ డాక్టర్‌కు ఉత్తమ పరిశోధక అవార్డు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం నందు పి.జి డాక్టర్ గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్. పృథ్వీరాజ్ కారుమూరి గారికి ఉత్తమ పరిశోధక అవార్డు వచ్చినందుకు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్. బి వెంగమ్మ అభినందిం చారు.సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగాధిపతి డాక్టర్. వెంకటరామి రెడ్డి ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం రెసిడెంట్ డాక్టర్. పృథ్వి రాజ్ ,క్లోమ గ్రంధి వ్యాధుల మీద చేసిన పరిశోధనను, అక్టోబర్ 13 నుండి 15 వ తేదీ వరకు కొల్ కత్తా లో జరిగిన ఇండియన్ అసోసియే షన్ ఆఫ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి వార్షిక సదస్సు లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ పరిశోధనగా ఎంపిక చేయడం జరిగిందిని డాక్టర్.వెంకటరామి రెడ్డి తెలిపారు.స్విమ్స్ విద్యార్థుల పరిశోధనకు వచ్చిన గుర్తింపు విభాగం/ ఆసుపత్రి యొక్క అత్యుత్తమ వైద్య విజ్ఞాన ప్రమాణాలకు కొలమానం అని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం లో ఎక్రిడేషన్ పొందిన తొలి ప్రభుత్వ రంగ ఆసుపత్రి, రోగులకు అత్యాధు నిక సూపర్ స్పెషాలిటీ సేవలు అందిస్తున్న ఆరోగ్య ప్రదాయిని స్విమ్స్ అని ఈ సందర్భంగా తెలిపారు.

ముక్కంటి ఆలయంలో నిషేధాలు ఎవరికోసం...?



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అప్పుడప్పుడు వింతలు.. చిత్ర..విచిత్రాలు చోటు చేసుకుంటూ ఉంటాయి. ఒక్కో అధికారి... ఒక్కో ట్రస్ట్ బోర్డు వచ్చినప్పుడల్లా విధానాలు మారిపోతూ ఉంటాయి.. ప్రస్తుతం ఉన్న ట్రస్ట్ బోర్డు నవంబరు ఒకటో తేదీ నుంచి ఆలయంలోకి సెల్ఫోన్లను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఇది స్వాగతించాల్సిన విషయం.. చాలా చాలా సంతోషించాల్సిన అంశం.. అయితే ఏ విధంగా అమలవుతుందో.. ఏ విధంగా అమలు చేస్తారో అనేది వేచి చూడాల్సి ఉంది. సెల్ఫోన్లను ఆలయం లోకి తీసుకెళ్లడం వల్ల పవిత్రతకు భంగం వాటిల్లుతున్నదో ..లేక వారు చేస్తున్న అక్రమాలు బయటపడతాయనో తెలియదు కానీ సెల్ఫోన్లను నిషేధించడం మాత్రం భద్రత దృష్ట్యా మంచిదే. గతంలో ఒక అధికారి ఆలయం లోకి కెమెరాలు తీసుకెళ్లకుండా నిషేధం విధించారు. అయితే వారం రోజులు పాటు ఆయన కార్యాలయానికి రాలేక పోయారు. ఆలయంలో అనధికారికంగా శివలింగం, నంది విగ్రహాలను ఏర్పాటు చేసిన తర్వాత మరో అధికారి విలేకరులు మాత్రమే ఆలయంలోకి కెమెరాలు తీసుకెళ్లకుండా విచిత్రమైన ఉత్తర్వులిచ్చారు. అయితే సెల్ ఫోన్లో ఫోటోలు తీసి పంపిన ఉద్యోగిపై ఎటువంటి చర్యలు లేవు. వార్త రాసిన విలేకరిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను తాను రక్షించుకోవడానికి, సస్పెండ్ కాకుండా ఉండడానికి ఆ అధికారి ఈ చర్య తీసుకున్నట్లుగా భావించాల్సి ఉంటుంది. అదేవిధంగా ప్రస్తుతం కూడా ఆలయంలోకి సెల్ ఫోన్లు తీసుకెళ్లకూడదని ప్రకటించారు. ఎవరూ తీసుకెళ్లకుండా నిషేధించడం అంత సాధ్యమయ్యే పని కాదు. ఆలయానికి వస్తున్న వీఐపీలు సహా ఎవరూ కూడా సెల్ఫోన్లను తీసుకెళ్లకుండా టిటిడి తరహాలో నిషేధించా ల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా ఆలయంలో నిషేధించాల్సిన అంశాలు కూడా చాలా ఉన్నాయి. కొందరు పర్మినెంట్ ఉద్యోగులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, విలేకరులు దళారుల అవతారమెత్తి ఆలయంలో హల్చల్ చేస్తున్నారు. మరికొందరు రాజకీయ పార్టీల పేరుతో అడ్డదారుల్లో దర్శనాలు చేయించి వేలకు వేలు సంపాదించుకుంటున్నారు. లక్ష రూపాయలకు పైగా జీతం తీసుకుంటున్న ఒక ఉద్యోగి కూడా దళారి పని చేస్తుండడం ఈ ఆలయంలో ఒక ప్రత్యేకతగా చెప్పు కోవచ్చు. రాహు కేతు మండపాల్లో అక్రమంగా వసూ ళ్లు ఏ మాత్రం ఆగడం లేదు. కావలసిన చోటికి డ్యూటీ వేయించుకోవాలంటే సమర్పణలు చేసుకో వాలని బహిరంగ ఆరోపణ. రాహు కేతు మండపాల్లో వస్తున్న ఆదాయాన్ని, ఆలయంలో వస్తున్న ఆదాయాన్ని వారం వారం పంచుకుంటున్నారని బహిరంగ ఆరోపణలు. వీటిపై నిషేధాలు ఎందుకు లేవో తేల్చాల్సిన అవసరం కూడా ఉంది. ఎవరైనా వీఐపీలు వచ్చిన సందర్భంగా ఎక్కడికి అక్కడ గేట్లను మూసివేసి భక్తులను ఇబ్బంది పెట్టే వారిని నిషేధించాల్సిన బాధ్యత ఎవరిదో తేలాలి. ఆలయానికి వస్తున్న వీఐపీలకు ప్రత్యేక దర్శనం చేయించడం చాలా సులభమైన పని. అయితే అన్ని గేట్లు మూసివేసి భక్తులను ఇబ్బంది పెట్టడం సహేతుకం కాదు. దీనిపై ఇప్పటికే పలుమార్లు వివాదాలు వచ్చాయి. అయినా అధికారుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. వస్తున్న వీఐపీ లకు అసంతృప్తి. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఆలయంలో పెత్తనం చేయడం సర్వ సాధారణంగా మారి పోయింది. దేవస్థానం అధికారులు, సిబ్బంది ప్రేక్షక పాత్ర వహించడంపై నిషేధం విధించాల్సిన అవసరం ఉంది. నిషేధించాల్సిన అంశాల గురించి ఉన్నతా ధికారులు, ట్రస్ట్ బోర్డుచర్చించినిర్ణయంతీసుకుంటేవాయులింగేశ్వరుడు కూడా సంతోషిస్తాడని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా నాగులచవితి పండుగ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట :సూళ్లూరుపేటలో నాగులచవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు,పట్టణ పరిసర ప్రాంతాలలో పలు చోట్ల ఉన్న నాగేంద్రుని పుట్టల వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు పూజలు చేశారు, అలాగే శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లో ఉన్న నాగేంద్రుని పుట్ట వద్ద నాగులచవితి ని పురస్కరించుకొని పూల తో ప్రత్యేక అలంకారం చేశారు, పెద్ద సంఖ్యలో భక్తులు తెల్లవారు జాము నుంచి పుట్ట వద్ద బారులు తీరి పుట్టలో పాలు ,గుడ్లు వేసి పిండి దీపాలు పెట్టి నూలు దారాలు చుట్టి,హారతులు ఇచ్చి నువ్వులు, సజ్జలు,వడపప్పు,బెల్లం నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు,ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి సారధ్యం లో ఆలయం కార్యనిర్వహణ అధికారి ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి ,పాలకమండలి సభ్యులు చంద్రారెడ్డి అధ్వర్యం లో భక్తులకు వసతులను సమకూర్చారు.

అనాధ పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర - నాయుడుపేట : విశాఖ శ్రీశారదాపీఠం పీఠాధిపతి శ్రీస్వరూపానందేంద్రసరస్వతి మహాస్వామి జన్మదినం పురస్కరించు కొని శనివారం నాయుడుపేట పట్టణం నందు ఉన్న చేయూత అనాధాశ్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాజారెడ్డి స్వయంగా పిల్లలకు భోజనం వడ్డించి, తన స్వహస్యంతో పిల్లలకు తినిపించారు ఈసందర్భంగా ఆయన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కృష్ణతో మాట్లాడుతూ పిల్లలు దైవంశ సంభూతులని అన్నారు. అటువంటి పిల్లలకు తాను సేవ చేసుకునే భాగ్యం కలగడం తన అదృష్టమని అన్నారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, నార్నేపాటి రవిశర్మ, కె.ఆర్.ఆర్.యువసేన సభ్యులు భరత్, సునీల్, వాసు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు దాడులలో 19 మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర - గూడూరు : అక్రమ మద్యం అమ్మకాలపై గూడూరు పట్టణం, చెన్నూరు గ్రామంలో గూడూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో టీం శనివారం దాడులు నిర్వహించింది. అక్రమ మద్యం కలిగి ఉన్న నరసయ్య, వెంకటసుబ్బయ్య అనే ఇద్దరు వ్యక్తులను రెండు వేరు వేరు కేసులలో అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం 19 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. వారి మీద కేసులు నమోదు చేసి మెజిస్ట్రేట్ ఎదుట హాజరపరిచారు. ఆ ఇద్దరు వ్యక్తులకు 15 రోజులపాటు రిమాండ్ విధించారు. ఈ దాడులలో సెబ్ సీఐ పీ. విజయ్ కుమార్, ఎస్ఐ ఏ. శేషమ్మ, సిబ్బంది రమేష్, ప్రసాద్, రాంప్రసాద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల కోసం ఆర్థికసాయం

విశాలాంధ్ర - గూడూరు : కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓ యువ కునికి జనసేన నాయకులు శనివారం ఆర్థికసాయం అందించారు. మెగాబ్రదర్, జనసేన పీఏసీ సభ్యులు నాగబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని మెగాబ్రదర్స్ సేవా సమితి ఆధ్వర్యంలో గాంధీనగర్‌కు చెందిన నాగిశెట్టి హరిబాబు అనే యువ కునికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా జన సేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు మాట్లా డుతూ నాగబాబు జన్మదినాన్ని పురస్క రించుకొని సేవా కార్యక్రమం చేయడం అనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు, మెగా అభిమానులు జగదీష్, నాగార్జున, శివ, రాకేష్, శంకర్, సాయి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కామిరెడ్డి సత్యనారాయణరెడ్డికి అభినందనలు తెలిపిన ఎంపీపీ

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి రైతు కుటుంబంలో పుట్టి అంచల అంచలగా ఎదుగుతూ ఎన్ డి సి సి చైర్మన్గా పదవి పొంది మరల వైఎస్ఆర్సిపి అబ్జర్వర్ పదవి నెల్లూరు సిటీ రావడం ఉమ్మడి నెల్లూరులో తనకు ఉన్న మంచి పేరును పెంపొందించుకున్న వ్యక్తి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అని జెడ్పిటిసి నన్ను విస్కిలా తెలియజేశారు. సత్యనారాయణ రెడ్డి మీద గౌరవంతో తన భుజాల మీద నెల్లూరు సిటీ అబజార్వర్ నియమించిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మరెన్నో పదవులు పొందాలని ఆశిస్తూ కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, నన్న ప్రిస్కల్ల , జితేంద్ర, పీవీ రమణారెడ్డి, అట్ల గోపాల్, పరంధామ్మ నాయుడు, అట్లా కృష్ణయ్య, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అనాధ ఆశ్రమానికి ధనవంతు సాయం

విశాలాంధ్ర : ఎర్రవారిపాలెం: యర్రావారిపాలెం మండల తెలుగుదేశంపార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులు కుంభానాగరాజ అనాధ ఆశ్రమానికి తమవంతు సహాయంగా బియ్యం గుడ్లు పండ్లు పంపిణి చేయడం జరిగింది. అనాధాశ్రమంలో ఆశ్రమ పొందుతున్న వ్యక్తులు హర్షం వ్యక్తం చేశారు.

సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్.జగన్: ఎమ్మెల్యే



విశాలాంధ్ర - గూడూరు : సంక్షేమ పథకాల ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని 30వ వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరలా ప్రజలు సీఎం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గడపగడప కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు ఎమ్మెల్యేకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాయినాథ్, వైసీపీ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, నాశిన నాగులు, మీరా రెడ్డి, మురళి, నరసయ్య, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

'డబ్బు ఎర చూపిన మాట వాస్తవమే': చంద్రిత తండ్రి



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తన కుమార్తె కేసు విషయంలో అంజూరు శ్రీనివాసులు డబ్బు ఎర చూపిన మాట వాస్తవమేనని చంద్రిత తండ్రి ఠాగూర్ చెప్పారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసు రాజీకి వస్తే అన్ని తాము చూసుకుంటామని చెప్పడంతో పాటు... తమకు డబ్బు ఇవ్వబోయారన్నారు. అయితే తాను ఆ డబ్బు తీసుకోకుండా సున్నితంగా తిరస్కరించానని ఆయన చెప్పారు. తన కుమార్తె చంద్రి త మృతదేహానికి దహన సంస్కారాలు చేయాలని పోలీసులు కూడా తనపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. అయితే కేసు ఏదో ఒకటి తేలే వరకు తమ కుమార్తె మృత దేహానికి అంతిమ సంస్కారాలు చేయమన్నారు. ఇదే విషయం పోలీసులకు కూడా తాను తేల్చి చెప్పినట్లు ఆయన తెలిపారు. కాగా తాను చంద్రిత కుటుంబ సభ్యులకు డబ్బు ఎర చూపలేదని... మానవతా దృక్పథంతో మాత్రమే వారిని పలకరించడానికి వెళ్లాలని... డబ్బు ఎర చూపినట్లు నిరూపిస్తే రాజకీయాలకు స్వస్తి చెబుతానని అంజూరు శ్రీనివాసులు శుక్రవారం మీడియాతో చెప్పిన సంగతి తెలిసిందే. ఇపుడు ఈ విషయం చంద్రిత తండ్రి స్వయంగా చెప్పడంతో వైసీపీ నేతలకు గొంతులో వెలక్కాయ పడ్డట్టు అయింది. ఇపుడు వారు ఠాగూర్ కు ఏం సమాధానం చెబుతారో వేచి చూడాల్సి ఉంది.

ఇన్ ఛార్జి సూపర్ వైజర్లను నియమించ వద్దు



విశాలాంధ్ర-తొట్టంబేడు: కర్నూలు జోన్‌కు సంబంధించి తుది తీర్పు వచ్చే వరకు అంగన్ వాడీల్లో గ్రేడ్-2 ఇన్ ఛార్జి సూపర్ వైజర్లను నియ మించవద్దని ఫలితాల కోసం నిరీక్షిస్తున్న అంగన్ వాడీ వర్కర్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శనివారం తొట్టంబేడు ఐసీడీఎస్ కార్యాలయంలో తమ ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ ఏడాది ఆగస్టు 18న తాము గ్రేడ్-2 సూపర్ వైజర్ పోస్టులకు పరీక్షలు రాసి... మెరిట్ జాబితలో ఉన్నామన్నారు. ఈ పరీక్షల విషయంలో కొంతమంది న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో కర్నూలు జోన్ తప్ప... మిగిలిన జోన్లలో నియా మక ప్రక్రియ చేపట్ట వచ్చని ఉత్తర్వులు ఇచ్చారని వారు తెలిపారు. కర్నూలు జోన్ కు సంబంధించి ఈ నెల 31న తుది తీర్పు వచ్చే అవకాశం ఉందన్నారు. అంతవరకు ఇన్ ఛార్జి సూపర్ వైజర్లను నియమించ వద్దని వారు కోరారు. ఒకవేళ ఇన్ ఛార్జిలను నియమిస్తే... సూపర్ వైజర్ల నియామకం ఇంకా ఆలస్యం అయ్యే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కారణంగా తాము నష్టపోయే ప్రమాదముందన్నారు. తమపై దయతో ఈ తీర్పు వచ్చే వరకు ఇన్ ఛార్జీల నియామకం ఆపాలని కోరారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో సురేఖ, కల్పలత, జ్యోతి, యమున తదితరులు ఉన్నారు.

మేఘనకు డాక్టరేట్ ప్రదానం



విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం బయోఇన్ఫర్మాటిక్స్ విభాగం పరిశోధక విద్యార్థిని కె.ఎస్.ఎన్.ఎం మేఘనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం. దామ్లా నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె జంతుశాస్త్రం విభాగానికి చెందిన అధ్యాపకులు డాక్టర్ వై. సునీత పర్యవేక్షణలో "స్టడీ ఆఫ్ జీన్ ఎక్స్ ప్రెషన్ ప్రొఫైల్ అండ్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ నావల్ థెరప్యూటిక్ టార్గెట్స్ అగైనెస్ట్ బ్రెస్ట్ క్యాన్సర్" అనే అంశంపై పరిశోధక గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ ను ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. మేఘనకు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా...?

కూలెందుకు సిద్ధంగా ఉన్న నీళ్ళ ట్యాంక్ - ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని జీవిస్తున్న స్థానికులు

విశాలాంధ్ర - చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాం నడి ఒడ్డులో నిర్మించిన మంచినీళ్ల ట్యాంక్ శిధిలవస్థకు చేరుకొని కూలేందుకు సిద్ధంగా ఉన్నది ఈ ట్యాంక్ నీ ఆనుకొని చిన్న పిల్లల అంగనవాడి భవనము చుట్టుపక్కల కాపురం రస్తులు ఉన్నారు దీంతో కాపురాలు ఉన్న స్థానికులు అంగనవాడి సిబ్బంది ఏ క్షణంలో ఏ ప్రమాదం సంభవిస్తుందో అని అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. వివరాల్లోకెళ్తే 1993 వ సంవత్సరంలో అప్పటి మంత్రివర్యులు పసల పెంచలయ్య మల్లాం గ్రామ ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం మంచినీటి ట్యాంక్‌ని మంజూరు చేయించగా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అక్కడ ఉన్న ఉప్పునీరు పోసి ట్యాంక్ పనులు చేయడం వలన 30 సంవత్సరాలకే పూర్తిగా పెచ్చులు ఊడి ఇనప కమ్మిలు కనిపిస్తూ ట్యాంక్ ప్రమాదపు టంచులకు చేరుకుంది పలు పర్యాయాలు అటు కాపురం ఉంటున్న గ్రామస్తులు పత్రికా విలేకరులు సంబంధిత గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులకు మండల ఎంపీడీవోకి సమస్యను గురించి అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లిన స్పందించిన దాఖలాలు లేవు నిన్న మొన్నటి రోజున చిట్టమూరు మండల సర్వసభ్య సమావేశంలో సాక్షాత్తు జిల్లా పరిషత్ చైర్మన్ సమక్షంలో మల్లాం గ్రామ సర్పంచ్ పోలయ్య మంచినీటి ట్యాంక్ సమస్యను గురించి సమావేశంలో చైర్మన్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో సమావేశంలో ఉన్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వారం రోజుల్లో ట్యాంకును తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు కానీ ఇప్పటివరకు ఏఒక్క అధికారి గాని శిథిలవస్తులో ఉన్న ట్యాంక్ వైపు కన్నెత్తి చూడలేదు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధి కారులు స్పందించి తక్షణం ఆట్యాంక్‌నుతొలగించి స్థానిక కాపురస్తుల ప్రాణాలను కాపాడాలని వేడుకుంటున్నారు.

బహిరంగ వేలం నోటీసు

తేదీ:29.10.2022

పెళ్లకూరు మండలం నందమాల చెరువులో చేపలు పట్టేందుకు వేలం తేదీ7-11-2022 ఉదయం 10 గంట లకు డిఎల్పిఓ అనుమతి పొందిన వారిచే నిర్వహించబడును. మద్దతు ధర 20వేల పైగా కాగా 5000డిపాజిట్‌చెల్లించి పాటలో పాల్గొనవలసి ఉంటుంది.

ఇట్లు
పంచాయతీ కార్యదర్శి

జగనన్న ఇళ్ల నిర్మాణాలపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - తిరుపతి : నవరత్నాలలో అత్యంత ప్రాధాన్యత అంశమైన జగనన్న ఇళ్ళ నిర్మాణాలను తిరుపతి మునిసిపల్ పరిధిలోని వాటిని సకాలంలో నాణ్యతతో చేపట్టి పురోగతి తీసుకు రావాలని అన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి తిరుపతి మునిసిపల్ కమిషనర్ అనుపమ అంజలి తో కలసి జగనన్న ఇళ్ళ నిర్మాణాల పురోగతి పై లే అవుట్ల వారీగా సంబందిత అధికారులతో సమీక్ష జరిపి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక పరిధిలో అర్హులైన ప్రజలకు చిందేపల్లి, జి పాల్యం, కళ్ళూరు, ఎం. కొత్తపల్లి, సూరప్ప కశం లో వివిధదశల్లో ఉన్న ఇళ్ళ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయడానికి అవసరమైన సిమెంట్, ఇసుక, స్టీల్, ఇటుక వంటి వాటిని ప్రణాళిక బద్ధంగా సమకూర్చుకోవాలని అన్నారు. అక్కడక్కడ లేఅవుట్ లలో కోర్టు కేసులు, స్థల సమస్యలు ఉన్న వాటిపై సమీక్షించి దిశా నిర్దేశం చేసారు. హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పురోగతి తక్కువున్న లే అవుట్ లలో సంబందిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, లే అవుట్ ఇంఛార్జి అధికారులు రోజు వారీగా సమీక్షించుకొని లక్ష్యాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రతివారం ఈ అంశంపై కలెక్టర్ సమీక్ష చేస్తానని పురోగతి లేకుంటే చర్యలు తప్పవని అన్నారు.ఈ సమావేశంలో తిరుపతి ఆర్డిఓ కనక నరసారెడ్డి పిడి హౌసింగ్ లేబెట్ ఇన్చార్జిలు డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి సూపరింటెంట్ ఇంజనీర్ మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు నష్ట పోకుండా సమన్వయంతో కృషిచేయాలి : డిఆర్ఓ

విశాలాంధ్ర - చిత్తూరు: విద్యార్థుల ఎవ్వరు నష్టపోకుండా కళాశాలల యజమాన్యం,సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవిన్యూ అధికారి యన్. రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక డిఆర్ఓ సమావేశం హాల్ నందు సాంఘిక, బీసీ, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు యూనివర్సిటీల ప్రతినిధులతో నవంబర్ 10 న జగనన్న విద్య దీవెన పంపిణీ పై సమన్వయ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్య దీవెనకు సంబంధించి నవంబర్ 10న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న విద్య దీవెన నాలుగో విడత నిధులు విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాలకు బటన్ నొక్కి నిధులు జమచేయడం జరుగుతుందని తెలిపారు.దీనికి సంబంధించి విద్యార్థుల తల్లుల ఖాతాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని పరిశీలించాలన్నారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా 75 శాతం హాజరు ఉంటేనే విద్య దీవెన వస్తుందని, వాటినే రెన్యు వల్ చేయాలన్నారు. తల్లులు ఖాతాలకు జమ చేయడం వల్ల తల్లులు తమ పిల్లలు చదివే కళాశాలలకు వెళ్లి తమ పిల్లల ఎలా చదువుతున్నారు,సక్రమంగా కళాశాలలకు వస్తున్నార లేదా వంటి విషయాలని తెలుసుకోవలసిన బాధ్యత తల్లులకు వుంటుందనే ఉద్దేశంతో నే ముఖ్యమంత్రి తల్లుల బ్యాంక్ ఖాతాలకు విద్య దీవెన నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. తల్లులు ఖాతాలకు జమచేసిన ఏడు రోజుల్లోగా కళాశాలలకు ఫీజు చెల్లించేలా తల్లులకు అవగాహన కలిగించాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన రాలేదని,కళాశాలల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్నారని స్పందన కార్యక్రమంలో విద్యార్థులు ఫిర్యాదులు చేయడం జరుగుతున్న దని ఇంకా పై ఈ లాంటి సమస్యలు రాకుండా చూడాలని సంబందితా అధికారులను ఆదేశించారు. జ్ఞానభూమి యాప్లో ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా ఉంటే అలాంటి వాటిని కూడా పరిశీలించాలన్నారు. ప్రతి కళాశాలలు తప్పనిసనిగా రెన్యూవల్ చేసుకోవాలన్నారు. ప్రతి కళాశాలలో జగనన్న విద్య దీవెన కు సంబంధించి ఒక నోడల్ ఆఫీసర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి, ఎస్.కె.రబ్బాని బాషా, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి చిన్నారెడ్డి, ఆర్ ఐ ఓ, జిల్లాలోని సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు వివిధ యూనివర్సిటీల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు తనిఖీ

పలమనేరు - విశాలాంధ్ర : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం పంచాయతీ రాజ్ కమిషనర్ వారు మండల పరిషత్తు కార్యాలయమును తనిఖీ చేపట్టారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేసి రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అనంతరం జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి అందుబాటులో ఉన్న అధికారులతో హౌసింగ్ పంచాయతీరాజ్ భవనములు జె ఎస్ ఎస్ ఎస్ డబ్ల్యు వి సి స్కీం లపై సమీక్ష నిర్వహించరు. పనులు త్వరగాపూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించరు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఎంపీడీఓ విద్యాసాగర్,వి.కోట ఎంపీడీఓ కె.ఎన్.బాలాజీ ఈఓ పి ఆర్ ఆర్ డి గిరిధర్,సూపరింటెంట్ ఏ ఓ రాజేష్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలకు ఆడిట్ పై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్రస్ట్, ఇందిరా నగర్, కరకంబాడి నందు, రాష్ట్రీయ సేవాసమితి పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు ఆదేశానుసారం పొదుపు సంఘాలకు ఆడిట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొదుపు సంఘాలను ప్రతి సంవత్సరము పొదుపు సంఘాల అంతర్గత ఆడిట్ విభాగము ద్వారా ఆడిట్ చేసి ప్రతి సంఘానికి ఆడిట్ రిపోర్ట్ అందించడం జరుగుతుంది. దీనిలో భాగంగా సెప్టెంబర్ నెలలో దొడ్ల మిట్ట క్లస్టర్లో ఉన్న 53 సంఘాలను, 692 మంది సభ్యులకు సంబంధించి, అన్ని పుస్తకాలను మరియు పొదుపులు ఆఫీసు నుంచి ఇచ్చిన అప్పులు పొదుపులపై వడ్డీలు, మూల నిధిలో భాగం, బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన అన్ని లెక్కలను, సంఘాలు జరుపు సమయములోనే అందరి సభ్యుల సమక్షంలో, ఆడిట్ చేసి ఈ నెల 29వ తారీఖున సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రతి సంఘానికి ఇద్దరు లీడర్లను పిలిపించి ఆడిట్ రిపోర్ట్ అందించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి సంఘాన్ని, పారదర్శకంగా, అందరి సమక్షంలో ఆడిట్ చేసి, అన్నీ సంఘాల లెక్కలన్నీ సరిచూసి అవగాహన కల్పించి, సంఘాల, సభ్యుల అభివృద్ధికి పూర్తిగా తోడ్పాటు అందిస్తున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల అంతర్గత ఆడిట్ విభాగ సిబ్బంది ప్రకాష్, సిబ్బంది వెంకట కుమార్, నాగమణి, ఇందుమతి, జ్యోతి, గౌతమి, స్వాతి, శంకరయ్య క్లస్టర్ లీడర్లు పాల్గొన్నారు.

మాంసం దుకాణాలపై కమిషనర్ ఆకస్మిక దాడులు

- 300 కేజీల చికెన్ పట్టివేత

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పలు చికెన్ షాపులపై శనివారం మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. అంబేడ్కర్ నగర్ లోని 300 కేజీల నిల్వ చికెన్ ను స్వాధీనం చేసుకుని డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎక్కువ రోజులు నిల్వ ఉంచి ప్రజలకు ఆ ఆహార పదార్థాలు అమ్మే వ్యాపారస్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల పట్టణంలో పలు చికెన్ దుకాణాలను తనిఖీ చేసినప్పుడు నిల్వ ఉంచిన చికెన్ ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అంబేద్కర్ నగర్లో చికెన్ షాప్ లో తనిఖీ చేయగా వారం రోజుల నుంచి నిల్వ ఉంచి ఐస్ గడ్డకట్టిన చికెన్ గుర్తించామని తెలిపారు. వ్యాపారస్తులు తమ ఆదాయం కోసం నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విక్రయించి ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేయవద్దని హెచ్చరించారు. దుకాణం యజమానికి నోటీసులు జారీ చేసి షాపును మూయిస్తున్నామని వెల్లడించారు. ఇటువంటి వ్యాపారాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో తీరిన వైద్యుల కొరత

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో ఎట్టకేలకు వైద్యుల కొరత తీరింది. స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవ చూపడంతో ముగ్గురు కొత్త వైద్యులను సంబంధిత వైద్య ఉన్నతాధికారులు నియమించారు.ఈ నేపథ్యంలో జనరల్ మెడిసిన్ వైద్యులుగా డాక్టర్ సురేష్, చిన్నపిల్లల వైద్య నిపుణులుగా డాక్టర్ చంద్రస్,కంటివైద్య నిపుణులుగా డాక్టర్ రమాప్రియ కొత్తగా బాధ్యతలు స్వీకరించినట్టు ఈ సందర్భంగా ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ రమేష్ చెప్పారు.గతంలో ఇక్కడ పనిచేస్తున్న కొందరు వైద్యులు బదిలీలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఏర్పడింది.ఈ క్రమంలో ఇద్దరు డాక్టర్లు మాత్రమే ఓపిలో రోగులను చూసే పరిస్థితి వచ్చింది.పైగా రోగుల సంఖ్యకు తగ్గట్టుగా ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో వైద్యులు లేకపోవడంతో వైద్య సేవలు కూడా తీసికట్టుగా మారింది.ఈ నేపథ్యంలో వైద్యుల కొరతపై పత్రికల్లో ప్రత్యేక కథనాలు వెలువడ్డాయి.దీంతో వైద్యుల కొరతపై స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రత్యేక దృష్టి సారించి దీనిపై రాష్ట్ర వైద్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎట్టకేలకు కొత్త వైద్యుల నియామకం జరిగింది.ఈ క్రమంలో వైద్యులు బాధ్యతలు స్వీకరించడంతో శనివారం ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల కళకళలాడింది.ఇప్పటికే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారిగా డాక్టర్ రమేష్, జనరల్ వైద్యులుగా విద్యాసాగర్, డెంటల్ డాక్టర్గా ప్రతిభ, ఫిజియోథెరపిస్ట్ గా సురేఖ పనిచేస్తున్నారు.ముగ్గురు కొత్త వైద్యులు నియామకంతో పూర్తిస్థాయిలో 24 గంటలు వైద్య సేవలు ఇక అందుబాటులోకి వచ్చింది. ప్రతిరోజు దాదాపు 400 నుంచి 500 వరకు ఓపికి రోగులు వస్తున్నారు.అయితే వైద్య కొరత తీరడంతో రోగుల సంఖ్యను గణనీయంగా పెంచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించాల్సి ఉన్నట్టు సర్వత్ర అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

జిల్లాలో టిబి తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలో ఎనీమియా తగ్గించుటకు వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రణాళిక బద్ధంగా చేపట్టాలనీ,టి బి తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలి అని ఆరోగ్య శాఖపై పలు అంశాలపై సమీక్షిస్తూ జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ పై సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎనీమియాతో గర్భిణులు ఎవరైతే చాలా తీవ్రత తో, మధ్యస్థ తీవ్రతతో బాధ పడుతున్న వారిని ఖచ్చితత్వంతో గుర్తించాలని రిపోర్ట్ సరిగా అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ అంశం సుస్థిర అభివృద్ధి సూచికలలో అత్యంత ప్రాధాన్యత అంశం అని చీఫ్ సెక్రెటరీ తరచూ సమీక్షిస్తున్నారు అని అన్నారు.ఇలాంటి తీవ్రత ఉన్న వారి వివరాలు గ్రామ వార్డు సచివాలయం పరిధిలో పిహెచ్సి వారీగా గుర్తించి వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ వారికి పౌష్ఠికా హారం అందించడం వైద్య సహాయం అందించడం వంటివి చేయాలని, ఇలాంటి వారి వివరాలు సంబంధిత పి హెచ్ సి డాక్టర్లు తప్పని సరిగా దృష్టి సారించాలని కోరారు. కొమ్మేపల్లి, బాలైపల్లి, బి ఎన్ కండ్రిగ, కోవనుర్, ఏర్పేడు, నారాయణ వణం తదితర ప్రాంతాల్లో ఎక్కువ తీవ్రత ఉన్న వాటిలో ఎక్కువ ఫోకస్ చేసి పని చేయాలని అన్నారు.చిన్న పిల్లల్లో, కౌమార దశ అమ్మాయిల పై కూడా ఎనీమియా పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. టాబ్లెట్లు సకాలంలో అందించాలని అన్నారు. జిల్లాలో క్షయ నివారణ పై దృష్టి సారించి, బాధితులకు పౌష్ఠికాహారం మందులు ఇవ్వాలని అన్నారు. జిల్లాలో సుమారు 1750 మంది ఉన్నారని వారికి పౌష్ఠికాహారం అందించే దిశగా నెలకు రూ 700 ఆరు నెలలకు సరిపడా ఇచ్చేకి సుమారు రూ.4200 అవుతుందని అధికారులు తెలుపగా, అందుకు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిశ్రమలు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ముందుకు రావాలని కోరారు. వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నవాటిని సంబంధిత పిహెచ్సి డాక్టర్ ఏ ఎన్ ఎం లు ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు కలిసి సందర్శించి సరియైన సమాచారంతో ఉండాలని అన్నారు. వాటి నిర్మాణాల్లో పురోగతి ఉండాలని అన్నారు. వ్యాక్సినేషన్ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ శ్రీహరి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ హనుమంత రావు, సుధా రాణి, డి పి ఎం ఓ, శ్రీనివాస రావు, డి ఐ ఓ శాంత కుమారి, జిల్లా టి బి నిర్మూలన అధికారి అరుణ సులోచన దేవి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, డి పి ఓ రాజశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మెగా వైద్యశిబిరం

మనం ఆరోగ్యంగా ఉంటేనే మనతో పాటు అందరూ ఆరోగ్యంగా ఉంటారు - పోలీసు కుటుంబాలకు, సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - తిరుపతి :పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం గౌరవ రాష్ట్ర డిజిపి శ్రీ కె.రాజేంద్ర నాథ్ రెడ్డి, ఐ.పీ.ఎస్., ఆదేశాల పై జిల్లా యస్.పి శ్రీ పి.పర మేశ్వర రెడ్డి, ఐ.పీ.యస్ అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరాన్ని నిపుణులైన వైద్యుల పర్యవేక్ష ణలో నిర్వహించారు. యూరాలజీ ,ఆర్థోపెటిక్ గైనకాలజీ ,జనరల్ ఫిజీషియన్ పెర్మటాలజీ, డెంటల్, ఆప్తమాలజీ, ఈ ఎన్ టి డాక్టర్ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బి.పి, బ్లడ్ షుగర్ టెస్ట్, ఈ.సి.జి, డెంటల్, కంటి, 2 డి ఎకో వంటి వైద్య పరీక్షలు మరియు వాటికి సంబందించిన సలహాలు, సూచనల తో పాటు తీసుకోవలసిన జాగ్రత్తల పై వైద్య సిబ్బంది అవగహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరవీరుల త్యాగాలను స్మరించు కుంటు జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ పరిధిలో వారం రోజుల నుండి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శనివారం రోజు పోలీస్ గ్రౌండ్ నందు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పోలీసుకుటుం బాలకు, సిబ్బందికి అన్ని రకాల ఆరోగ్యపరీక్షలు నిర్వహించా మన్నారు. సిబ్బంది, పోలీసు కుటుంబాలు వైద్య పరీక్షలు చేయించుకుని నిజ జీవితంలో ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలుంటే వాటిని ముందుగానే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకుని అపోహలు అనుమానాలు అంటే వాటిని నివృత్తి చేసుకోని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొంతమంది సరైన అవగాహన లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు పోలీసులు ఆరోగ్యంగా, ఫిట్ నెస్ తో ఉంటనే మనతో పాటు కుటుంబం, సమాజం బాగుంటుందని పోలీస్ అంటేనే పని ఒత్తడి ఎక్కువగా ఉంటుందని మన ఆరోగ్యం కోసం ఎదో ఒక సమయాన్ని కేటాయించు కొని వ్యయం చేయాలని అలాగే చెడు అలవాట్లకు దూరంగా ఉండి సత్ప్రవర్తన తో బాధ్యతాయుతమైన జీవితాన్ని గడపాలని జిల్లాల్లో పనిచేస్తున్న అదరు అయు ఆరోగ్యముగా ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు ఈ ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటుకు కృషి చేయించిన జిల్లా ఎస్పీ కి, డాక్టర్లకు పోలీసు కుటుంబాల వారు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరాన్ని ముందుగా అడిషనల్ యస్.పి లు అడ్మిన్ శ్రీమతి ఇ.సుప్రజ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి కులశేఖర్ , పోలీస్ యూనిట్ డాక్టర్ శ్రీమతి కవిత, రమాదేవి హాస్పిటల్ అధినేత డాక్టర్ శశిధర్ రెడ్డి, డాక్టర్ కిషోర్, డా.భువనేశ్వరి, నవీన్ నేత్రాలయం వారి బృందం, యస్.బి డి.యస్.పి రమణ, ఆర్.ఐ లు రెడ్డప్ప రెడ్డి, చంద్రశేఖర్, నాగభూషణం, పోలీసు కుటుంబాల వారు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమశేఖర్.

మెగా రక్తదాన శిబిరం: సహకరించిన చేగువేరా టీం

విశాలాంధ్ర - గూడూరు : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలలో పోలీసుశాఖ అద్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పోలీసులు, విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా 24 గంటలూ ప్రజల కోసం పోలీసులు పనిచేస్తారన్నారు. ఎందరో పోలీసుల త్యాగమే ఈ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం అని తెలిపారు. వారిని స్మరించుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. రూరల్ సీఐ దశరథరామారావు మాట్లాడుతూ ప్రజాపయోగ సేవా కార్యక్రమాల్లో చేగువేరా ఫౌండేషన్ ముందుండి సేవలందించడం అభినందనీయమని కొనియాడారు.ఈ రక్త దాన శిబిరంలో సీఐలు హజరత్ బాబు, దశరథరామారావు, ఎస్ఐలు బ్రహ్మానా యుడు, గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, అద్యాపకులు, పోలీసులు, చేగువేరా ఫౌండేషన్ పైలట్ టుం సభ్యులు కే.మస్తాన్ రెడ్డి, పి.మునికుమార్, ఏ.సత్య, యు.గురుప్రసాద్, నవీన్, పి.వెంకీ, బి. రిషిత్ రెడ్డి, పి. ప్రేమ్ కుమార్, పి.అజయ్, ఏ.దినేష్, ప్రశాంత్, శ్రావణ్, కిషోర్ రెడ్డి, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

బహుళార్థక వ్యవసాయ గోదాములకు స్థలం కేటాయింపు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో పలు పంచా యతీలలో బహుళార్థక ప్రయోజత వ్యవసాయ గోదాములకు స్థలం కేటాయించడం జరిగిందని స్థానిక తహసిల్దార్ సుబ్రమణ్యం చెప్పారు.జిల్లా ఉన్నతాధికాలం ఆదేశాల మేరకు వ్యవసాయ గోదాముల భవనాలను నిర్మించడానికి దాదాపు 50 సెంట్లు స్థలాన్ని కేటాయించినట్టు ఆయన పేర్కొ న్నారు. ఇందులో భాగంగానే ఎంపిక చేసిన కాలమ నాయు డుపేట, రాజగోపాల పురం ,కన్నవరం, మదనంబెడు, సిరణం బూదూరు తదితర గ్రామాల్లో అర్ధ ఎకరా చొప్పున స్థలం కేటాయించినట్టు వివరించారు.ఈ స్థలాలను నాలుగు నెలలకు ముందే గుర్తించిన ప్రస్తుతం సింగల్ విండో అధికారులకు ఆయా గ్రామ సచివాలయ సర్వేల ద్వారా స్థలాలను చూపడం జరిగిందన్నారు.ముఖ్యంగా బహులార్ధక ప్రయోజిత వ్యవసాయ గోదాముల వల్ల రైతులు పంటలను నిల్వ చేసుకోవడానికి సౌకర్యం ఉంటుందన్నారు.దీంతోపాటు విత్తనాలు కూడా గోదాములో నిల్వ ఉంచుకునే వసతి ఏర్పడుతుందన్నారు.

లంపీ చర్మ వ్యాధి టీకాలు వేయించండి

జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పాడి ఆవులకు లంపీ చర్మ వ్యాధి నిరోధక టీకాలను అశ్రద్ధ చేయకుండా వేయించాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు సిబ్బందిని ఆదేశించారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, బి.ఎన్.కండ్రిగ, వరదయ్యపాళెం, కె.వి.బి.పురం, ఏర్పేడు మండలాలకు చెందిన పశువైద్యులు, సహాయకులకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాలను వణికిస్తున్న ఈ వ్యాధిని అరికట్టడం కోసం ఇప్పటికే పశువుల రవాణాను నిషేధించామని, పాడి ఆవులకు టీకాలు ప్రాముఖ్యతను రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేసి లంపీ చర్మ వ్యాధిని అరికట్టాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు. తిరుపతి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ ఎ.రవికుమార్ మాట్లాడుతూ ఈ టీకాల కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు చేస్తూ, పారదర్శకంగా చేపట్టాలన్నారు. లక్ష్యాన్ని సకాలంలో చేయాలన్నారు. సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.వి.శ్రీకాంత్ బాబు, డాక్టర్ మునిరాజ, డాక్టర్ ఇందిరమ్మలు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర - నాయుడుపేట : విశాఖ శ్రీశారదాపీఠం పీఠాధిపతి శ్రీస్వరూపానందేంద్రసరస్వతి మహాస్వామి జన్మదినం పురస్కరించు కొని శనివారం నాయుడుపేట పట్టణం నందు ఉన్న చేయూత అనాథాశ్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాజారెడ్డి స్వయంగా పిల్లలకు భోజనం వడ్డించి, తన స్వహస్యంతో పిల్లలకు తినిపించారు ఈసంద ర్భంగా ఆయన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కృష్ణతో మాట్లాడుతూ పిల్లలు దైవంశ సంభూతులని అన్నారు. అటువంటి పిల్లలకు తాను సేవ చేసుకునే భాగ్యం కలగడం తన అదృష్టమని అన్నారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, నార్నేపాటి రవిశర్మ, కె.ఆర్.ఆర్.యువసేన సభ్యులు భరత్, సునీల్, వాసు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో వేడుకగా నాగుల చవితి వేడుకలు

స్వామికి విశేష పూజలు, మహా మంగళ హారతులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి ఆలయంలో సూర్య భగవాన్ దేవాలయం పక్కన ఉన్న స్వామివారి రుద్ర పాదాలు చెంత ఉన్న నాగలయంలో నాగుల చవితి వేడుకలను శనివారం వేడుకగా నిర్వహించారు. నాగలయంలో ఉన్న నాగశిలకు పాలు, పెరుగు, తేనె, పంచామృతం, చందనం పలు రకాల సుగంధ ద్రవ్యాలతో నాగశిలకు అభిషేకాలు పలు రకాల పుష్పాలతో, సుగంధ పరిమళాలతో శోభామయంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించి మహా మంగళ హారతులు నై సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర క్షేత్రంలో నాగుల చవితి సందర్భంగా స్వామివారి రుద్ర పాదాలు వద్ద నాగుల చవితికి అన్ని రకాల అభిషేకాలు జరిగాయన్నారు. పాలు పెరుగు పంచతంత్రం కుంకుమ పసుపు సుగంధ ద్రవ్యాలతో అన్నిటితో చాలా అద్భుతంగా అభిషేకలు జరిపినట్లు తెలిపారు. అదేవిధంగా స్వామివారికి ఇష్టమైనవి నువ్వులతో చిమీల్లు, సద్దలు, పాలు అన్నంతో నైవేద్యం సమర్పించారు. ముఖ్య ఉద్దేశం ఏమంటే ఈ క్షేత్రంలో ఉన్న ప్రజలంతా ఆరారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ధర్మకర్త మండలి అధికారులు ఎప్పటికప్పుడు ఏ కార్యక్రమమైనా ప్రధాన అర్చకులు పండితులు, పరిచారకులు సాంప్రదాయం పద్ధతిగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు కొండూరు సునీత, లక్ష్మీ, ప్రత్యేక ఆహ్వానితుల పాలకమండలి సభ్యులు జూలకంటి సుబ్బారావు, శ్రీదేవి, లక్ష్మీపతి, ఎంపి సిల్క్ వెంకటసుబ్బయ్య, ఆలయ సిబ్బంది టెంపుల్ ఇన్ స్పెక్టర్ హరి యాదవ్, శ్రీనివాసులు రాజు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు కరుణ గురుకుల్, వేద పండితుల అర్ధగిరి, ఆంజనేయ శర్మ, పరిచారకులు గోవింద్ శర్మ, శ్రీపాదం భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి డిఇఓ

విశాలాంధ్ర - కార్వేటినగరం : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. శనివారం మండలంలోని జరుగుతున్న రెండవ దశ టీచింగ్ ఎట్ ది రైట్ లెవెల్ శిక్షణా కార్యక్రమాన్ని డిఇఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం యొక్క ఉద్దేశాలు లక్ష్యాలను క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న బోధనా పద్ధతులను క్షేత్రస్థాయిలో అమలు పరచాలని ఉపాధ్యా యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయ రాలు నాగలక్ష్మి, ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు రిసోర్స్ పర్సన్ లు గిరిబాబు, రఘురామకృష్ణ, నరేష్, సర్దార్, మండల ఏఐ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ భేష్ : సిఎంఓ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రభుత్వ పాఠశాలల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ భేష్ అని సమగ్ర శిక్షణ సిఎంఓ గుణశేఖర్ కొనియాడారు. శ్రీకాళహస్తి ఇటిఎంఎస్ కాసాగార్డెన్ నందు రెండు విడతలుగా స్పెల్ 2 నందు నిర్వహిస్తున్న ఎపిఎంస్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా ఎపిఎంఎస్ ద్వారా ఫీల్డ్ ట్రిప్ పాఠశాలల పర్యవేక్షణ - పరిశీలనలో భాగంగా సమగ్రశిక్ష సిఎంఓ గుణశేఖర్, ఇఇ రవీంద్రబాబు, రిసోర్స్ పర్సన్ జి.సురేషు సరస్వతీబాయి పురపాలక ఉన్నత పాఠశాలను పరిశీలించి, పాఠశాలలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్ర మాలు మనబడి నాడు-నేడు, జగనన్న విద్యా కానుక, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, కంప్లయింట్ బాక్స నిర్వహణ, టోల్ ఫ్రీ, చైల్డ్ అబ్యూస్ తదితర కార్యక్ర మాలు భేషుగ్గా ఉందని పరిశీలించిన ఎపిఎం (అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్) 32 మంది సభ్యుల బృందం కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని డి. బృందాదేవి, పాఠశాల కమిటీ ఛైర్మన్ పి.మంగ, ఎండిఎం పర్యవేక్షకులు జయరామనాయుడు, కె.వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.